# అడల్ట్స్ ఓన్లీ కథ

ముచ్చర్ల రజనీ శకుంతల

# అది ఇదేనన్నమాట!

''స్వర్గం నుంచి భూమ్మీదకి చేజారిన ఆ ప్రదేశాన్ని చూసి, చిత్తం మరిచి, చిత్తర్వులా చోద్యం చూస్తూ, మొత్తంగా సృష్టినే 'శృంగార రససృష్టిగా మార్చాలని, మన్మధుడి విల్లునే పాళీగా మార్చి, వర్షాన్ని సిరాగా చేసి, రతీదేవి హొయలును అక్షరాలుగా తీర్చి, ప్రకృతిని చిత్రంగా గీసి, క్షణకాలం విభ్రాంతమై, చిర్నవ్వుతో, రోమాంచిత ధృక్కులతో తన రససృష్టిని చూసినంతనే, ఆ దృశ్యం, అదృశ్యంగా చూస్తోన్న మన్మధుడే శృంగారోన్మ్ముఖుడైనాడో, రతీదేవి సరస సల్లాపాలకు ఆహ్వానం పలుకుతూ బాహువులతో స్వాగతించిందో..విధాత సృష్టితో, మన్మధుడి స్పర్శతో, ప్రకృతి సాన్నిహిత్యంతో ధన్యమైన ఆ కూర్గ్‌కు ఎంత కులుకో..తియ్యదనాల ఆ జ్ఞాపకాలకు ఎంత టెక్కో...''

★ ★ ★

మైసూర్..

రైల్వేస్టేషన్..

అనుదీప్ వెనుకే సిన్సియర్లీ యువర్స్‌లా బుద్ధిగా, ముద్దుగా అడుగులేస్తోంది మంత్ర.

స్టేషన్ బయట కొందరు బోర్డు పట్టుకుని నిల్చున్నారు.

'వెల్‌కమ్ టు కూర్గ్..వెల్‌కమ్ టు మిస్టర్ అండ్ మిసెస్ మంత్ర-క్లబ్ మహేంద్ర రిసార్ట్స్' అని బోర్డు పట్టుకున్న వ్యక్తిని సమీపించాడు అనుదీప్.

''అయామ్ అనుదీప్'' అంటూ స్నేహపూర్వకంగా చేయి చాచాడు అనుదీప్.


''వెల్‌కమ్ సర్..అయామ్ సుబ్రహ్మణ్యం. .గెస్ట్స్ కో-ఆర్డినేటర్‌ని. మా రిసార్ట్స్‌కు వచ్చే గెస్ట్స్‌ని ఇన్వయిట్ చేయడం, వాళ్ళకు కావలసిన సహాయం అందించడం నా డ్యూటీ'' చెప్పాడు అనుదీప్ వంకే చూస్తూ సుబ్రహ్మణ్యం అనబడే ఆ వ్యక్తి.

''నైస్ మీటింగ్ యు..షీ ఈజ్ మై బ్రీత్ మంత్ర..'' చిర్నవ్వుతో పరిచయం చేసాడు అనుదీప్.

అబ్బురంగా ఆ జంట వంకే చూసేడు సుబ్రహ్మణ్యం. కూర్గ్ లాంటి హిల్‌స్టేషన్‌కు దేశం నలుమూలల నుంచే కాదు, ప్రపంచం నలుమూలల నుంచీ వస్తారు. భిన్న సంస్కృతులు, రకరకాల జంటలు..ఎక్కువగా హనీమూన్ జంటలే వస్తాయి. పెళ్ళయిన కొత్తలో వుండే మురిపెం, ఆత్రం అతనికి తెలియనివి కావు. తమ మెంబర్స్‌కు ఆతిథ్యం యివ్వడం వరకే తమ డ్యూటీ..అంతకు మించి ఎవ్వరి విషయంలోనూ ఆసక్తి చూపించడు అతను.

కానీ, ఎందుకో అనుదీప్-మంత్ర జంటలో అతనికేదో ప్రత్యేకత కనపడుతోంది.

★ ★ ★



శృంగార కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన రచన

''మీరు తెలుగువారా?'' అడిగాడు అనుదీప్ సుబ్రహ్మణ్యాన్ని.

''విజయవాడ మా స్వస్థలం..పదేళ్ళ కిందటే ఇక్కడికి వచ్చాను. దాదాపు ఇక్కడే సెటిలయ్యాను. మీరు..''

''మంత్ర..మేడిన్ వైజాగ్..నాది హైద్రాబాద్... ఈమధ్యే మ్యారేజ్ అయింది'' చెప్పాడు అనుదీప్.

''హనీమూన్ అన్నమాట'' చిన్న నవ్వుతో అన్నాడు సుబ్రహ్మణ్యం.

## ప్చ్! ఇలియానా!!

**దేవదాసు, పోకిరి సినిమాల్లో తన గ్లామర్‌తో కుర్రకారుని ఉర్రూతలూగించిన ఇలియానా మూడో సినిమా 'ఖతర్నాక్' ఆ క్రేజ్ అమాంతం పడిపోయేలా చేసిందనేది లేటెస్ట్ సినీ టాక్. 'ఖతర్నాక్'లో ఇలియానా అందాలు మరీ వల్గర్‌గా 'ఆరబెట్టింది' అనేది అంతా చెప్పుకుంటున్న విషయం. ఓ జూనియర్ ఆర్టిస్టు కంటే అధ్వాన్నమైన డ్రెస్సింగ్‌లతో తక్కువ స్థాయి గెటప్‌లో కనిపించడం 'ఖతర్నాక్' సినిమా పరాజయంలో ప్రముఖ పాత్ర పోషించిందని చెప్పుకోవడం విచారకరం. ఈ సినిమా దర్శకుడ్ని పూర్తిగా నమ్మడం వల్లే తన ఇమేజ్‌కి ఇంతగా నష్టం కలిగిందని ఇలియానా వాపోతున్నట్టు ఆమె సన్నిహితుల ఉవాచ. ఏదేమైనా ఇకపై పాత్రల ఎన్నికలో మరింత జాగ్రత్తగా వుండడానికి ఇలియానా గట్టిగా నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.**



''భార్యాభర్తలు ఒకరికొకరు అర్థం చేసుకోవడానికి కొంత ఏకాంతం, మరికొంత సాన్నిహిత్యం, ఇంకొంత మంచి వాతావరణం కావాలి. ఇది మా ఫీలింగ్ జోన్. మా ఫీలింగ్స్‌ని ఇక్కడే డిపాజిట్ చేసి వెళ్తాం. ప్రతీ సంవత్సరం వడ్డీ తీసుకువెళ్ళడానికి వస్తాం'' చెప్పాడు అనుదీప్.

ఒక్క క్షణం స్థబ్దుగా వుండిపోయేడు సుబ్రహ్మణ్యం. అనుదీప్ మంచి భావకుడే కాదు, పరిణతి ఉన్న ప్రేమికుడు అని అర్థమైంది. అతను జీవితాన్ని ప్రేమిస్తున్నాడు. తన భార్యనే జీవితంగా మార్చుకుంటున్నాడు.

★★★

''మైసూరు నుంచి ఆరు గంటల ప్రయాణం సార్. కూర్గ్ మంచి హిల్‌స్టేషన్. కాఫీ తోటలకు ప్రసిద్ధి. ఇక్కడ్నుంచి కాఫీ తోటలు, టీ తోటలు, పనస తోటలు..లోయలు..చెట్లూ..కనువిందు చేస్తాయి సార్'' సుబ్రహ్మణ్యం చెబుతున్నాడు.

సాయంకాలం బద్ధకంగా కదులుతోంది. రాత్రి వడివడిగా వస్తోంది. వాతావరణం ఆహ్లాదంగా వుంది. రోడ్డుకు రెండు వైపులా కాఫీ తోటలు... అమ్మాయిలు వీపునకు బుట్ట తగిలించుకొని బుట్ట బొమ్మల్లా ఇంటి ముఖం పడుతున్నారు. కొందరు టీ ఆకులను అలవోకగా బుట్టలోకి వేసుకుంటున్నారు. చాలా నైపుణ్యంతో ఆ పనిచేస్తున్నారు. ఆ దృశ్యం చాలా గొప్పగా వుంది.

కాఫీ తోటలను చూస్తోంటే కాఫీ ఘుమఘుమలు నాసికా పుటాలను పరామర్శిస్తోన్న ఫీలింగ్. కారు క్లబ్ మహేంద్ర రిసార్ట్‌ని చేరింది. అప్పటికి సన్నని వాన తుంపర మొదలయ్యింది. హిల్ ప్రాంతంలోని కాటేజీలు, హోటల్లు, గెస్ట్‌హౌస్‌లు రంగు రంగుల విద్యుద్దీపాలతో సింగారించుకుంటున్నాయి. అమ్మాయిల అందాల్లా జిగేలుమంటున్నాయి.

క్లబ్ మహేంద్రా వారు అలాట్ చేసిన కాటేజీలోకి వెళ్ళారు. బెడ్‌రూమ్ నీట్‌గా అలంకరించి పెట్టారు. హాల్లో సోఫా కమ్ బెడ్ వుంది. పగలు సోఫాలా, రాత్రులు బెడ్‌లా చేసుకోవచ్చని చేసి చూపించాడు బోయ్. బాల్కనీలోకి వచ్చి చూసారు ఇద్దరూ. చుట్టూ కొండలు. అక్కడక్కడ మినుకు మినుకు మంటున్న దీపాలు. ఆకాశం నల్లరంగుల్లో వున్న మబ్బుల్లో నిండివుంది. కిచెన్‌లో కట్‌లెరీ ఐటమ్స్, వోవెన్ అన్నీ సర్ది వున్నాయి. మినీ ఫ్రిజ్‌లో కోక్ బాటిల్స్, మినరల్ వాటర్ బాటిల్స్ సర్దివున్నాయి.

మంత్ర హాల్లో వున్న గ్లాస్‌డోర్‌లో నుండి బయటి అందాలు చూస్తోంది. కూర్గ్ అందాలు రాత్రిపూట వయ్యారాలు పోతున్నాయి.

బోయ్ అన్నీ చూపించి వెళ్ళిపోయాడు.

అనుదీప్ డోర్ లాక్ చేసి వచ్చాడు. ఆమె వెనగ్గా వెళ్ళి, తన చేతులతో చుట్టి, ఆమె జడలో తురిమిన మల్లెల వాసనను ఆఘ్రాణిస్తూ, ఆమె మెడవంపు మీద పెదవులు ఆన్చి కళ్లు మూసుకున్నాడు.

ఆమె అతని నిశ్చల తపస్సును ఆటంక పర్చకూడదన్నట్టు అలానే నిలబడిపోయింది.

''మంత్రా... నీ చూపుల్లో, చేతల్లో ఏదో మంత్రముంది'' అన్నాడు ఆమె మెడమీద ముద్దు పెట్టుకుంటూ.

''నేను మంత్ర పుష్పాన్ని..మీ ముందు, మీకోసం..మీకర్పితం అవ్వడం కోసం తయారైన మంత్రపుష్పాన్ని'' ఆమె పాయిటిగ్గా అంది.

అతని చేతి వ్రేళ్ళు ఆమె పొట్టను, నాభిని నొక్కిపెడుతూ, తన వైపు అదుముకుంటున్నాయి.

''రొమాన్స్‌లో ఇంత కిక్కు వుంటుందని అనుకోలేదు'' అతను గుసగుసగా అని ఆమె చెవి కొసను తన పెదవుల మధ్య బిగపట్టాడు.

ఆమె గిర్రున అతనికి అభిముఖంగా తిరిగి, పాదాలను పైకి లేపి, అతని పెదవులు అందుకునే ప్రయత్నం చేస్తూ ''రొమాన్స్‌లో ఆవకాయ రుచి, ఫాస్ట్‌ఫుడ్ టేస్ట్, మత్తుమందు కిక్కు కలిసి వుంటుంది'' అంది.

''వ్వాట్...'' అతను ఆశ్చర్య


పడిపోయి అడిగాడు. ఆమె అతని పెదవులను తన పెదవులతో కరిచేసింది.

''అబ్బా..'' అన్నాడతను.

''ఇది ఆవకాయ రుచి..'' అంది అతడికి మరికాస్త దగ్గరగా జరుగుతూ.. ఆ ప్రయత్నంలో.. అప్రయత్నంగానో, ప్రయత్నంగానో ఆమె అతడ్ని మరికాస్త కరుచుకుపోయింది. అతనికి గొప్ప రిలీఫ్‌గా వుంది. ఆమె నడుంని గట్టిగా నొక్కి పట్టాడు.

''ఇది ఫాస్ట్ ఫుడ్ టేస్ట్..'' అంది అలానే అతని కౌగిలిలో అరెస్టవుతూ.

''మరి మత్తుమందు..''



ఆమె అలానే కార్పెట్ మీద పడుకుండిపోయింది. పాలరాతి శిల్పం కార్పెట్‌పై పడుకుండిపోయినట్టుంది. పాలరాతి శిల్పం తన కాఠిన్యాన్ని విడిచి మెత్తబడి... ఊపిరి పోసుకుంటున్నట్టు వుంది. ఆమె పాదాలు..నడుం ఒంపు..నాభి... అతనికి నిశ్వాసమే కష్టమవుతోంది.

ఆమె అతడికి ఆహ్వానాన్ని అందించింది చేతులు చాచి. ఆమె కళ్లు అరమోడ్పులయ్యాయి. అతని శరీరం విద్యుద్ఘాతాన్ని క్షణకాలం చవిచూసింది. ఆమె చేతులు అతని నడుంని చుట్టి, అతని బరువును అంచనా వేస్తున్నట్టు వున్నాయి.

''ఇదే మత్తుమందు కిక్కు...మళ్ళీ మళ్ళీ కావాలని అనిపిస్తుంది'' అంది మంత్ర.

★ ★ ★

మెల్లిగా నడుస్తూ.. ఆమెకు చేయి అందించాడు అనుదీప్. ఇద్దరూ కొండపైకి చేరుకునే ప్రయత్నంలో వున్నారు. చుట్టూ కాఫీతోటలు వీళ్ళని పలకరిస్తున్నాయి. పనస చెట్లనిండా బరువైన పనస పళ్ళు గుత్తుల్లా వ్రేలాడుతున్నాయి. చల్లగాలి వీళ్ళ చుట్టూ తిరుగుతూనే వుంది. అప్పుడప్పుడు ఉరుములు-మెరుపులు.. ఆ మెరుపుల్లో కూర్గ్ అందాలు.. క్షణాల్లోనే మబ్బులు సమావేశమవుతాయి. క్షణాల్లోనే మబ్బులు ఆనంద భాష్పాలను వర్షంగా జారవిడుస్తాయి. నల్లని మేఘాలు వయ్యారాలు పోతూ వుంటాయి. చిరు చిరు చినుకులు శరీరాలను ముద్దాడుతూ వుంటాయి.

కొండపైకి చేరుకున్నారు. చాలా వరకూ నిర్మానుష్యంగా వుంది. అక్కడక్కడ సిమెంట్ బెంచీలు, రాతి చప్టాలు.. చుట్టూ రెయిలింగ్, మంత్ర చిన్న పిల్లే అయింది. పిల్లలకోసం చిన్నపార్క్‌లా వుంది. ఉయ్యాల వూగింది. 'హలో..' అంటూ పైకి ఎగిరింది. ఓ మేఘం ఆమె చేతిని తాకుతోన్నట్టే వెళ్తోంది.

''ఏయ్.. మంత్రా! ఏం చేస్తున్నావు?'' అడిగాడు అనుదీప్ ఆమెను అపురూపంగా చూస్తూ.

''మేఘాలను అందుకుంటున్నాను. అచ్చు వైజాగ్‌లో మనం మామిడిచెట్టుకున్న మామిడికాయలను ఎగిరి అందుకుంటున్నట్టే..'' అంది ఎగురుతూనే. మేఘాలు తలలు వంచి, ఆ జంటని చూస్తూ సహ మేఘాలతో ఆ అబ్బురాన్ని చెప్పుకుంటున్నాయి. తలల మీదుగా వెళ్తున్న మేఘాలు వాళ్ళ తలపుల్లో ఆహ్లాదాన్ని నింపాయి.

ఒక్కసారిగా పెద్దగాలి.. ఆమె చీర కొంగు జెండాలా రెపరెపలాడింది. ఆమె వక్ష సౌందర్యం అతనికి ఈ ప్రపంచం సమస్తాన్ని మరిచేలా చేసింది. ఆమె అల్లరిగా చూసింది. ఉక్రోషంగా చీర కుచ్చెళ్ళు లాగింది.

''మేఘాలు చూస్తున్నాయి'' అన్నాడు అనుదీప్.

'కుళ్ళుకు చావనీ..' అన్నట్టు చూసి, చీరను లాగి పారేసింది. అక్కడెవ్వరూ లేరు. ఆ సమయంలో వుండరనీ తెలుసు. ఎత్తయిన కొండ ప్రాంతం. మేఘాలు అప్పుడప్పుడూ వర్షిస్తూ వెళ్తూనే వున్నాయి.

అప్పుడు...

అక్కడ...

ఆ యిద్దరే వున్నారు.

వాళ్ళిద్దరూ.. ప్రకృతీ.. పురుషులు.. వాళ్ళకే నియమ నిబంధనలూ వర్తించవు. రెండు శరీరాల రాపిడిలో ఫైర్ ప్లేస్ అవసరమే లేకపోయింది.

★ ★ ★

''అయామ్ సో లక్కీ...చాలామంది భర్తలు భార్యలకు ఏ నగలు కొనిపెట్టాలా..ఏ దేశాలు తిప్పాలా..ఎంత సంపాదించి పెట్టాలా..అని ఆలోచిస్తారు. కానీ భార్య మనసును, శరీరాన్ని ఎలా సంతృప్తి పర్చాలా అని ఆలోచించరు. నా మనసుకు స్వాంతన, నా శరీరానికి రిలాక్సేషన్..రెండూ కలిసిన గొప్ప అనుభూతిని అందించావు'' మంత్ర అంది అతని భుజం మీద తలవాల్చి.

ఇది జరిగిన ఇరవై అయిదు సంవత్సరాల తర్వాత....

ఇరవై అయిదు సంవత్సరాలు..ప్రతీ సంవత్సరం కూర్గ్ వస్తూ, రొమాంటిక్ అనుభవాలను డిపాజిట్ చేసుకుంటూ..ఇరవై అయిదవ సంవత్సరం...

కూర్గ్...

అదే ఎత్తయిన కొండమీద...

''ఏయ్..మంత్రా! అటు చూడు'' అన్నాడు అనుదీప్. ఓ అమ్మాయి ఎగిరే మేఘాలను అందుకునే ప్రయత్నం చేస్తోంది.

ఓ అబ్బాయి ఆమెను ఏదో అంటూ వీడియో తీస్తున్నాడు. చిన్న హాండీ వీడియో కెమెరాతో.

అతను ఆమెను టీజ్ చేస్తున్నాడు.


ఆమె ఉక్రోషంగా అతని గుండెల మీద కొడుతోంది కిలకిలా నవ్వుతూ.

అతడు మరింత దగ్గరకు లాక్కున్నాడు.

''ష్.. డోంట్ డిస్టర్బ్ దెమ్.. ఆమె మన కోడలు ప్రియ..వాడు మన పుత్రరత్నం అభిదీప్.''

''అరె.. వాళ్ళచ్చు మనలానే..''

''నేనే కోడలు పిల్లకు చెప్పాను. పాతికేళ్ళుగా ఆ కూర్గ్‌లో మన స్వీట్ మెమోరీస్‌ని విప్పి చెప్పాను. మన అభిదీప్‌కి ప్రియ స్వీట్ మెమోరీస్‌ని కానుకగా ఇవ్వాలని..మరో పాతికేళ్ళ వరకూ మనలానే వాళ్ళూ మధురోహలను డిపాజిట్ చేసుకోవాలని...''



రెండు జంటల మధ్య వ్యత్యాసమున్నా.. ఫీలింగ్స్‌లో, మెమోరీస్‌లో వ్యత్యాసాలు లేవు. ఈ ఫీలింగ్స్‌ని మీరు కోరుకుంటున్నారా? స్వీట్ మెమోరీస్‌ని మీ దాంపత్య జీవితంలోకి ఆహ్వానిస్తున్నారా? వెళ్ళండి మరి కూర్గ్.

☆